శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022

మీ బూతుల వల్ల ప్రజల బాధలు తీరవు

★ ఉన్నతమైన కృష్ణా జిల్లాలో ప్రజాప్రతినిధులు అనుసరిస్తున్న ఈ సంస్కృతి అత్యంత హేయం
★ ప్రజలు రోడ్డు లేక, ఉపాధి లేక, ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు లేక అల్లాడుతున్నారు
★ బూతు పురాణం కట్టిపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలి
★ రాష్ట్రంలోని రైతులు అత్యంత దీనమైన స్థితిలో ఉన్నారు
★ జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షం వహిస్తుంది
★ గుడివాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'ముఖ్యమంత్రి ప్రాపకం కోసమో.. రాజకీయ కక్షతోనో బూతులు మాట్లాడితే ప్రజలు హర్షించరు. ఏ మాత్రం ప్రజలకు ఉపయోగపడని బూతుల వల్ల ప్రజల కష్టాలు, బాధలు తీరవు. నోటికి ఏది వస్తే అది మాట్లాడి ఎదుటివారిపై మానసిక దాడి చేసేందుకు ఎమ్మెల్యేలను ప్రజలు ఎన్నుకోవడం లేద'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తల కుటుంబ సభ్యులకు పార్టీ నుంచి ప్రమాద బీమా చెక్కులను ఇచ్చేందుకు ఉమ్మడి కృష్ణాజిల్లా, గుడివాడ విచ్చేసిన ఆయన మంగళవారం రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "కృష్ణా జిల్లా పేరు చెబితే ఎందరో కవులు, మరెందరో రచయితలు, ఇంకెందరో మహానుభావులు టక్కున గుర్తుకొస్తారు. ఇక్కడి ప్రజల భాష, సంస్కృతి ఎంతో ఆదర్శంగా ఉంటుంది. గతంలో రాజకీయ నాయకులు సైతం అంతే హుందాగా వ్యవహరించేవారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు మాత్రం బూతులతో ఇతరులను ఇష్టానుసారం తిట్టడానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. దీనివల్ల ప్రజల సమస్యలు ఏ మాత్రం తీరవు. మీకు వ్యక్తిగత కారణాలు, ఇతర రాజకీయ అంశాలు ఉంటే దాన్ని వేరే విధంగా వ్యక్తపరిచేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. సాధారణ ప్రజలు సైతం వినలేని భాషను ఉపయోగిస్తూ రాజకీయ విమర్శలు అనుకోవడం మీకే సిగ్గుచేటు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుడివాడలో గతంలో పర్యటించినప్పుడు రోడ్లు ఎలా ఉన్నాయో ప్రస్తుతం కూడా అలాగే కనిపిస్తున్నాయి. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్యాంపెయిన్ కు ఈ ప్రాంతం నుంచి మంచి స్పందన వచ్చింది. ఎక్కడికి వెళ్లినా గోతులు పడిన రోడ్లు స్వాగతం పలుకుతున్నాయి. గుడివాడ నియోజకవర్గ ప్రజలకు పైవంతెన సమస్య ఉంది. అలాగే ఇక్కడి యువత నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారు. ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా మహిళలు సైతం ఇక్కడ కనీస పరిశ్రమలు వస్తే తమకు ఉపాధి కలుగుతుందని సూచించడం అబ్బురపరిచింది. ఇక్కడి ప్రజలకు తమకు ఏం కావాలో అవగాహన ఉంది. కేవలం తమ పిల్లలను ఇంటర్ వరకు చదివించి మాన్పించేస్తున్నామని , వారు ఉన్నత చదువులు చదివినా సరే ఇక్కడ ఉపాధి లభించడం లేదని వాపోతున్నారు. దీనిపైన స్థానిక శాసనసభ్యులకు ఏమాత్రం శ్రద్ధ లేదు. ఎప్పుడు చూసినా బూతులు, అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తూ ఫేమస్ కావడానికి, ముఖ్యమంత్రి దగ్గర శభాష్ అనిపించుకోవడానికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారు. గుడివాడ నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజల కోసం నిత్యం పోరాడేందుకు వారి సమస్యలు తీర్చేందుకు జనసేన పార్టీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది. ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ విధానం.

★ కొందరికేనా సంక్షేమం

సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులోనూ వక్రబుద్ధిని చాటుతోంది. తమ అనుకునే వారికి ఒకలా, ఇతర పార్టీ సానుభూతిపరులకు మరోలా సంక్షేమాన్ని అమలు చేస్తోంది. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన జనసేన క్రియాశీల కార్యకర్త భార్యకు సైతం వితంతు ఫించను ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదు. మరోపక్క రాష్ట్రంలో రైతులు వేదనతో ఉన్నారు. వారికి అవసరమైన ఏ సహాయం ప్రభుత్వం నుంచి అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు భరోసా కేంద్రాలు సైతం అత్యంత దీనంగా కనిపిస్తున్నాయి. వాటి పని తీరు మరీ తీసికట్టుగా తయారైంది. కేవలం రైతు భరోసా కేంద్రాల కోసం రూ.6 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వం తర్వాత రైతులకు వాటి వల్ల అందుతున్న ప్రయోజనం ఏమిటి అన్నది మాత్రం పట్టించుకోవడం లేదు. గడిచిన మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో ఏకంగా మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత బాధాకరం. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలోనే 46 మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం కలచివేసింది. వారిని ఆదుకునే విషయంలోనూ, ఆత్మహత్యలను నివారించే విషయంలోనూ ప్రభుత్వ స్పందన శూన్యం. జనసేన పార్టీ కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర ద్వారా ఎన్నో బతుకు వెతలు మాకు కనిపించాయి. క్షేత్రస్థాయిలో రైతు పడుతున్న ఆవేదన కళ్ళకు కట్టింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే రైతుల ఆగ్రహం చవిచూడక తప్పదు. ప్రతి ప్రజా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు జనసేన పార్టీ కచ్చితంగా కృషి చేస్తుంది. ప్రభుత్వానికి ప్రజల వేదన వినిపించేలా ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను వారి ముందు ఉంచుతాం. జనసేన పార్టీ చేపట్టిన జనవాణి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి మంచి స్పందన వచ్చింది. వాటిని ఓ పద్ధతి ప్రకారం ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కారమయ్యే ఏర్పాట్లు చేస్తున్నాం. స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు వచ్చిన రెండు వేల అర్జీలపై ప్రత్యేకంగా ఉత్తరాలు రాసి వాటిని పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు. మొదటి నుంచి జనసేన పార్టీ ప్రజాపక్షమే. వారి కోసం నిత్యం ఆలోచించే పార్టీ జనసేన పార్టీ" అని శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, మత్స్యకార వికాస విభాగం చైర్మన్ శ్రీ బొమ్మిడి నాయకర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నేతలు శ్రీ బండి రామకృష్ణ, శ్రీ పాలంకి సారథి బాబు, శ్రీ పాలంకి మోహన్ బాబు, శ్రీ బి.వి.రావు, శ్రీ సందు పవన్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 14 సెప్టెంబర్ 2022



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022

సికింద్రాబాద్ అగ్ని ప్రమాదం తీవ్ర విచారకరం

శతఘ్ని న్యూస్: సికింద్రాబాద్ లోని ఓ హోటల్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యటకులు ఈ విధంగా ప్రమాదం బారినపడి ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అగ్ని ప్రమాదంలో పలువురు క్షతగాత్రులయ్యారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం అందింది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాను. పర్యటకంగా, వాణిజ్యపరంగా, ఐటీ రంగంలో ముందుకు వెళ్తున్న తెలంగాణ రాజధానిలో ఇటువంటి ప్రమాదాలకు తావు లేకుండా హోటల్స్, బహుళ అంతస్తుల భవనాల్లో ఎప్పటికప్పుడు అగ్నిమాపక, ఇతర రక్షణ తనిఖీలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె.టి.ఆర్. గారికి సూచిస్తున్నానని శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు.

పారదర్శక పాలన అంటారు.. బటన్లు నొక్కుతారు

*క్షేత్ర స్థాయిలో పార్టీలు, కులాల పేరిట వివక్ష చూపుతారు
*వైసీపీ పాలనలో గ్రామ స్థాయిలో వివక్ష గూడుకట్టుకుపోయింది
*గ్రామాలు, రైతుల మధ్య చిచ్చు పెడుతున్నారు
*ఇల్లు కూలితే జనసేన సభ్యుడని వివక్ష చూపారు
*చల్లపల్లిలో జనసేన క్రియాశీల సభ్యుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ నాదెండ్ల మనోహర్
*పార్టీ తరపున రూ. 5 లక్షల బీమా చెక్కు అందచేత

శతఘ్ని న్యూస్: 'పారదర్శక పరిపానల అంటారు.. బటన్లు నొక్కుతున్నామంటారు.. క్షేత్ర స్థాయిలో మాత్రం మీరు ఏ పార్టీ.. మీరు ఏ కులం అని వివరాలు తెలుసుకుని మరీ వివక్ష చూపుతారు. గ్రామ స్థాయిలో గూడుకట్టుకున్న వివక్షతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి మాత్రం అద్భుత పాలన చేస్తున్నామంటూ ప్రజల్ని మభ్యపెడుతున్నార'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. అభివృద్ధిని అటకెక్కించిన ఈ ప్రభుత్వం గ్రామాల మధ్య, రైతుల మధ్య కూడా చిచ్చు పెడుతోందన్నారు. ఇదేనా మీ అద్భుత పాలన అని ప్రశ్నించారు. మంగళవారం కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ మెండు దొరబాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఇల్లు కూడా కూలిపోయి దుర్భర పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి ధైర్యం నింపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంపిన రూ. 5 లక్షల బీమా చెక్కును దొరబాబు భార్య శ్రీమతి జ్యోతికి అందచేశారు. అతని కుమార్తె చదువు బాధ్యతను, కూలిన ఇంటి స్థానంలో ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "మా పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ దొరబాబు అకాల మరణం బాధించింది. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా పార్టీ సభ్యులకు జనసేన అండగా నిలుస్తోంది. ప్రమాదవశాత్తు మా కార్యకర్తలు చనిపోయినప్పుడు పార్టీ నాయకత్వం మొత్తం కలసి వచ్చి ఆ కుటుంబానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంపిన బీమా చెక్కు అందచేసి ధైర్యం నింపాం. వారి స్థితిగతులు మమ్మల్ని కదిలించాయి.

*జనసేన సభ్యుడని ఇల్లు ఇవ్వలేదు

కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన పరిస్థితుల్లో ఇల్లు కూలిపోతే.. వైసీపీ ప్రభుత్వం వివక్షతో ఆ కుటుంబాన్ని ఆదుకోలేకపోయింది. ఓ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోలేనప్పుడు ఈ ముఖ్యమంత్రి ఎందుకు, రూ. లక్ష కోట్ల బడ్జెట్ ఎందుకు? ఈ ప్రభుత్వం చేసే ప్రచారంలో తప్ప పారదర్శకత ఎక్కడా కనబడడం లేదు. కేవలం జనసేన పార్టీ అనే కారణంతో ఇల్లు కట్టించలేదు. క్షేత్ర స్థాయిలో ఇంత దారుణ పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రి గారు పదే పదే అద్భుత పాలన అని చెబుతారు. గ్రామ స్థాయిలో ఉన్న వివక్షను మభ్యపెట్టి అద్భుత సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలకు చెబుతున్నారు. గ్రామాల మధ్య. చివరికి రైతుల మధ్య చిచ్చు పెట్టారు. రైతుల్ని ఏ కులం అని అడుగుతున్నారు. ఏ పార్టీ అని అడుగుతున్నారు. ఇంతకంటే దారుణం ఏముంది? బ్రిటీష్ కాలం నాడు ఏర్పాటు చేసిన లాకులు ఆధునీకరించమని అవనిగడ్డ ప్రాంతం రైతులు ఎప్పటి నుంచో అడుగుతున్నారు. కొంత మంది రైతులకే ఇన్పుట్ సబ్సిడి ఇస్తున్నారు. కొంత మంది రైతులకే పిండి, ఎరువులు ఇస్తున్నారు.

*ఈ ప్రాంతం రైతుల మీద వివక్ష ఎందుకు?

గ్రామ స్థాయిలో ఉన్న వివక్షని మభ్యపెట్టి అద్భుత సంక్షేమం అద్భుతు కార్యక్రమాలు జరుగుతున్నాయిని పదే పదే ప్రచారం చేసుకుంటున్నారు.. గ్రామాల మధ్య, రైతుల మధ్య చిచ్చు పెట్టారు. రైతుల్ని మీరు ఏ కులం అని అడుగుతున్నారు ఏ పార్టీ అని అడుగుతున్నారు. తరాలుగా అడుగుతున్న సమస్య లాకుల గురించి ప్రస్తావించారు. బ్రిటీష్ కాలం నాటి లాకులు ఇప్పటికీ ఆధునీకరించలేదు. ఇక్కడ మూడు పంటలు పండించే రైతులకు అండగా నిలవాల్సిందిపోయి వివక్ష చూపడం బాధాకరం. జనసేన పార్టీ బలమైన రాజకీయ పార్టీగా ప్రజల గళం వినిపిస్తుంది. 22ఏ చుక్కల భూముల సమస్య జనవాణి కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి వచ్చింది. ఈ సమస్యను ఇప్పటికే ప్రభుత్వంలో సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారంలో స్పందన రాకుంటే సమస్య మీద జనసేన పార్టీ తరపున ఓ నిర్ణయం తీసుకుని పోరాటం చేస్తాం. దురదృష్టకర పరిస్థితుల్లో నివసిస్తున్న మా పార్టీ సభ్యుడు శ్రీ దొరబాబు కుటుంబానికి అండగా నిలుస్తాం. వారికి మా బాధ్యతగా చక్కటి గృహాన్ని ఏర్పాటు చేస్తాం. బిడ్డల చదువులకు అండగా నిలుస్తామన్నారు.

*జీవించి ఉన్నంతకాలం శ్రీ పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటాం

'కష్టాల్లో ఉన్న వారిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదుకుంటారని... పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా స్వీకరించి అండగా నిలుస్తారని శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి విన్నాం. ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం. భర్త చనిపోయి, ఇల్లు కూలిపోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న మా కుటుంబానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారే దిక్కయ్యారు. పార్టీ కోసం పని చేసినందుకు ఈ విధంగా ఆదుకుంటారని కలలో కూడా ఊహించలేదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మా కుటుంబం మొత్తం జీవించి ఉన్నంత కాలం రుణపడి ఉంటాం' అని అవనిగడ్డ నియోజకవర్గం, చల్లపల్లి మండలానికి చెందిన పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ మెండు దొరబాబు భార్య శ్రీమతి జ్యోతి చెప్పారు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ధైర్యంతో ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఘంటసాల, చల్లపల్లి మండలాల నుంచి 70 మంది శ్రీ మనోహర్ గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర కన్వీనర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ మత్తి వెంకటేశ్వరరావు, శ్రీ బొలియశెట్టి శ్రీకాంత్, పార్టీ నాయకులు శ్రీ మండలి రాజేష్, శ్రీమతి రావి సౌజన్య, శ్రీ తాడిశెట్టి నరేష్, శ్రీ గాజుల శంకరరావు, శ్రీ సనకా ప్రసాద్, శ్రీ కాసర్ల ఫణివంశీ, శ్రీమతి లక్ష్మి సరస్వతి, పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు, అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

*కత్తులవారిపాలెంలో రూ. 5 లక్షల ఆర్థిక సాయం

పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, కత్తులవారిపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ పన్నమనేని వీర నాగాంజనేయులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందారు. కృష్ణా జిల్లా పర్యటనలో పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కత్తులవారిపాలెంలోని అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ ఇంట తండ్రి తనయులు కొద్ది నెలల తేడాతో మృతి చెందిన విషయం తెలుసుకుని బాధ పడ్డారు. శ్రీ నాగాంజనేయులు తల్లి శ్రీమతి శివనాగమల్లేశ్వరిని ఓదార్చారు. పార్టీ క్రియాశీలక సభ్యులకు అందించే రూ. 5 లక్షల రూపాయల బీమా చెక్కును ఆమెకు అందచేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు శ్రీ పోతిన వెంకట మహేష్, శ్రీ బండి రామకృష్ణ, శ్రీ బత్తిన హరి రామ్, శ్రీ పండమనేని శ్రీనివాస్, శ్రీ ఎస్.వి.బాబు, శ్రీ యడ్లపల్లి రామ్ సుధీర్, పెడన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022



పార్టీ పటిష్టత కోసం సమైక్యంగా శ్రమించండి

★ నెల్లిమర్ల నియోజకవర్గం శ్రేణులతో జనసేన పీఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు

★ "నా సేన కోసం.. నా వంతు.."కు నాయకులు, వీర మహిళలు, జనసైనికులు రూ. 4 లక్షలు అందజేత

శతఘ్ని న్యూస్: పార్టీ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని ప్రతీ జనసైనికుడు, వీర మహిళను భాగస్వాములను చేస్తూ పార్టీ పటిష్టత కోసం అందరూ సమైక్యంగా శ్రమించాలని నెల్లిమర్ల నియోజకవర్గం శ్రేణులకు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు సూచించారు. "నా సేన కోసం.. నా వంతు.." కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాయకులు, వీర మహిళలు, జన సైనికులు సమిష్టిగా రూ. 4 లక్షలు చెక్కు రూపంలో శ్రీ నాగబాబు గారి చేతుల మీదుగా జనసేన పార్టీకి అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగబాబు గారు మాట్లాడుతూ.. జనసేన పార్టీని గెలిపించుకోవాలి అనే బలమైన అభిప్రాయం ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతోందని, ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని స్పష్టం చేసారు. ఎన్ని ఒడి దుడుకులు ఎదురైనా లక్ష్య సాధన మరవ కూడదని అన్నారు. రానున్న కాలంలో నెల్లిమర్ల నియోజకవర్గంలో పర్యటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారు, శ్రీమతి రుక్మిణీ కోట గారు, నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన జనసేన ఉత్తరాంధ్ర రీజినల్ మహిళా కో ఆర్డినేటర్ శ్రీమతి తుమ్మి లక్ష్మీ రాజ్ గారు, దిండి రామారావు, బూర్లే విజయ్ శంకర్, పిన్నింటి రాజారావ్, తోత్తడి సూర్య ప్రకాష్, అచ్చెన్నాయుడు, ప్రమీల, శివ, అప్పలరాజు, రామ్ లక్ష్మణ్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆదుకుంది

*ప్రభుత్వం నుంచి ఫించన్ కూడా మంజూరు కాలేదు

*జనసేన క్రియాశీలక సభ్యుడు శ్రీ దాకారపు కొండలు కుటుంబం ఆవేదన

*పార్టీ తరపున రూ. 5 లక్షల చెక్కు అందచేసిన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'గత ఏప్రిల్ నెలలో ద్విచక్ర వాహనానికి గొర్రె అడ్డొచ్చి ప్రమాదం జరిగింది.. ఆయన కోమాలోకి వెళ్లిపోయారు.. కూలి చేసుకుంటేనే గాని పూట గడవని పరిస్థితి. అయినా ప్రభుత్వం నుంచి ఎవ్వరూ కనికరం చూపలేదు. ఆయన ఆసుపత్రిలో ఉండగానూ.. చనిపోయిన తర్వాత కూడా జనసేన కార్యకర్తలే మా కుటుంబానికి అండగా నిలిచారు. కష్టంలో ఉన్నామంటే వారికి తోచిన ఆర్థిక సాయం చేశారు'... ఇది కృష్ణా జిల్లా కైకలూరు నియోజకవర్గం, కొత్తపల్లికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు శ్రీ దాకారపు కొండలు భార్య శ్రీమతి మణి ఆవేదన. రోడ్డు ప్రమాదంలో శ్రీ దాకారపు కొండలు మృతి చెందగా., మంగళవారం పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అతని కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ తరపున క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ. 5 లక్షల చెక్కును శ్రీ కొండలు భార్యకు అందచేశారు. పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా స్వీకరించి నిరంతరం వారి శ్రేయస్సు కోరుకునే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని, పార్టీ తరపున అన్ని రకాలుగా వారికి అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారికి తన బాధలు చెప్పుకున్నారు. 'ముగ్గురు ఆడ బిడ్డలు.. పెద్ద కుమార్తె మానసికంగా ఎదగలేదు.. ఇలాంటి పరిస్థితుల మధ్య భర్త చనిపోయి ఏడు నెలలు గడచినా కనీసం వితంతు ఫించన్ కూడా మంజూరు కాలేద'ని వాపోయారు. ఆమెకు త్వరగా ఫించన్ వచ్చేలా అధికార యంత్రాంగంతో మాట్లాడాలని శ్రీ మనోహర్ గారు స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ శ్రీ బొమ్మిడి నాయకర్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీమతి బట్టు లీలా కనకదుర్గ, పార్టీ నాయకులు శ్రీ బండి రామకృష్ణ, శ్రీ బి.వి.రావు. శ్రీ నల్లగోపుల చలపతి, శ్రీ సిరిపురపు రాజబాబు, శ్రీ వర్రే హనుమాన్ ప్రసాద్, శ్రీ కొల్లి బాబి, శ్రీ వీరంకి వెంకటేశ్వర రావు, శ్రీ నానాజీ, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, జిల్లా, మండల కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

*కృష్ణా జిల్లావ్యాప్తంగా ఘన స్వాగతం

కృష్ణా జిల్లాలో మృతి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా నింపేందుకు వచ్చిన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘనస్వాగతం పలికాయి. విజయవాడ నుంచి బయలుదేరిన శ్రీ మనోహర్ గారికి పామర్రు నియోజకవర్గం పరిధిలో కరకట్ట మీద గజమాలలతో స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అవనిగడ్డ నియోజకవర్గంలో అడుగు పెట్టగానే భారీ ఎత్తున బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా ఆడపడుచులు హారతులు పట్టగా పెడన, కైకలూరు నియోజకవర్గాల్లోనూ భారీ గజమాలలతో సత్కరించారు.

యానాది సామాజిక వర్గం నుండి జనసేనలోకి భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గం పెడన మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ఎస్టి (యానాదులు) సోదరులు పెద్ద ఎత్తున జనసేన పిఏసి చిర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. గూడూరు మండలం కత్తులవాని పాలెం గ్రామంలో ఓ కార్యక్రమంలో జనసేన పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చెట్టు పాండు, మర్రి రాజేష్, మర్రి ఏడుకొండలు, మర్రి కృష్ణ, మర్రి మారేష్, మర్రి హనుమంతు, మర్రి నాగరాజు, గంధం గోపాలం, కొమిరగిరి శివ, మర్రి శివ, మర్రి పెద్దిరాజు, మర్రి గజేంద్రరావు, గంధం చందర్రావు, తుపాకుల సుబ్రమణ్యం, గంధం రమేష్, కొమరగిరి గోపి, గంధం పైడి, మర్రి కృష్ణ, చెట్టు మారేష్, చెట్టు రాజారావు, కొమరగిరి రమణ, చెట్టు మరియ, మర్రి రాములమ్మ, గంధం నాగేశ్వరమ్మ, మర్రి వాకలమ్మ, కొమరగిరి మారెమ్మ, మర్రి వీరమ్మ, మర్రి నాగమణి, తుపాకుల నాగమణి, మర్రి మాంకాలమ్మ, మర్రి నాగమణి, మర్రి దానమ్మ, గంధం దుర్గ, తుపాకుల దుర్గ, మర్రి రాజమ్మ, మర్రి పార్వతి, చెట్టు అన్నపూర్ణమ్మ, తుపాకుల ఏసుబాబు, తుపాకుల వెంకట్రావు, తుపాకుల రాజమ్మ జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు ఎస్టీ సోదరులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన హరిరామ్, జనసేన పార్టీ నాయకులు ఎస్ వి బాబు, మండల అధ్యక్షులు కార్యదర్శులు పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొనడం జరిగింది.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022



బత్తుల దంపతుల ఆధ్వర్యంలో 'నా సేన కోసం నా వంతు'

అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి లక్ష రూపాయల ఆర్థికసాయం

రాజానగరం జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమాన్ని రాజానగరం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, వారి సతీమణి మరియు ఆ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 'నా సేన కోసం నా వంతు' కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ.... దోచుకోవడం దాచుకోవడం కాకుండా తన కష్టార్జితంతో పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, జనసేన పార్టీకి ఆర్థిక భరోసా కల్పించి భవిష్యత్తులో ఉన్నతమైన సమాజం నిర్మించడం ప్రతి జనసైనికుడి లక్ష్యం కావాలని, దానికి తగ్గట్టు ప్రతి ఒక్కరూ మీకు తోచిన విధంగా పార్టీకి ఆర్థిక విరాళాలు ఇవ్వాలని కోరారు. అలాగే మీరు ఎంత ఇచ్చారు అన్నది ముఖ్యం కాదని, ఎంతమంది పార్టీ నిర్మాణంలో భాగస్వాములు అయ్యారన్నది ముఖ్యమని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి లక్ష రూపాయల ఆర్థికసాయం

రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో బత్తుల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో స్థానిక నేతలు అతి చిన్న వయసులోనే అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న రాజా భూలక్ష్మి అనే చిన్నారి విషయం తెలపగా బత్తుల దంపతులు ఆమెకి ఆపరేషన్ నిమిత్తం తక్షణమే స్పందించి మానవతా దృక్పథంతో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో ఇదే చిన్నారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన విషయం విధితమే. అనంతరం చిన్నారికి భవిష్యత్తులో పార్టీ తరపున అన్ని విధాలాగా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

రాజానగరం జనసేనలో చేరికలు

రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో బత్తుల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి, మట్ట వెంకటేశ్వరరావు సమక్షంలో వైసిపి, టిడిపి నుండి సింగవరం గ్రామానికి చెందిన ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందిన 50 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వారికి రాజానగరం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

తెలంగాణా జనసేన విద్యార్థి విభాగ నాయకుల అక్రమ అరెస్టు

కార్పొరేట్ కాలేజీలు చేస్తున్న దందాను సాక్షాధారాలతోని కేసీఆర్ కి అసెంబ్లీ సాక్షిగా ఇవ్వడానికి వెళ్ళిన జనసేన విద్యార్థి విభాగ నాయకులను అసెంబ్లీ దగ్గర అరెస్టు చేసిన పోలీసులు.

శతఘ్ని న్యూస్: ఇంజనీరింగ్ కాలేజీల్లో 30% మేనేజ్మెంట్ సీట్లతో ఏటా దాదాపు 5 వేల కోట్ల వ్యాపారం చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్షా ఇరవై ఐదువేలు ఉండాల్సిన ఒక్కో సీటుని 15-20 లక్షలు వసూలు చేస్తున్న గీతాంజలి, గోకరాజు గంగరాజు, శ్రీ ఇందు మరియు ఇతర అన్ని కార్పొరేట్ కాలేజీల బండారం పక్కా వీడియో ఆధారాలతో అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడానికి వెళ్ళిన జనసేన విద్యార్థి విభాగం నాయకులని అసెంబ్లీ ఆవరణలో ప్రభుత్వం తన పోలీస్ వ్యవస్థతో అక్రమంగా అరెస్ట్ చేసి గోశామహల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. జనసేన విద్యార్థి విభాగం ఎల్లవేళలా ప్రజల గొంతుకై ఉంటుని మరొకసారి తెలియజేస్తున్నామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో జనసేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్, ఉపాధ్యక్షుడు గోకుల్ రవీందర్ రెడ్డి, హైదరాబాద్ జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు మహేష్ పెంటల, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ నాయక్ రంజిత్ రెడ్డి మధు గౌడ్, అజయ్, హరీష్ నాయక్, సురేష్, రాము, విజయ్, క్రాంతి తదితరులు ఉన్నారు.

కందరాడలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన పార్టీ పిలుపుమేరకు జనసేన పార్టీ వ్యవస్థాపక నిర్మాణం కొరకు జనసైనికులను, వీర మహిళలను భాగస్వాములను చేస్తూ పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన నాయకులు వెన్నా జగదీష్ నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ విరాళాల సేకరణ ప్రోగ్రాం 'నా సేన కోసం నా వంతు' అనే కార్యక్రమం సోమవారం 15వ గ్రామంగా కందరాడ చేరుకోవడం జరిగినది. కందరాడ గ్రామ జనసేన పార్టీ ఎంపీటీసీ పిల్లా సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ప్రోగ్రాం జనసేన నియోజకవర్గం నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ సమక్షంలో జనసేన నాయకులు పిల్లా వెంకటదినేష్, పిల్లా శివ, మోటూరి మహేష్, వాకపల్లి సూర్య ప్రకాష్ లతో సంయుక్తంగా నిర్వహించడం జరిగినది. ప్రతి గ్రామంలోలాగే కందరాడ నందు రూపాయలు 1001/- ముందుగా తాను జనసేన పార్టీకి డొనేట్ చేసి స్థానిక జనసైనికులను జనసేన నాయకులను భాగస్వాములను చేసిన వెన్నా జగదీష్ స్థానిక యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి రాష్ట్ర పరిస్థితులు చేరుకుంటున్న వైనాన్ని వివరించి, నా సేన కోసం నా వంతు ప్రోగ్రాంలో యువత భాగస్వామ్యులు అవ్వవలసిన అవసరాన్ని విశదీకరించారు. కులాలుగా మతాలుగా వర్గాలుగా ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్న నేటి పాలన స్థితిని ఇంతకంటే ఘోరంగా 4దశాబ్దాల క్రితం మన ఆంధ్రప్రదేశ్ కంటే 3 రెట్లు పెద్దదైన ఉత్తరప్రదేశ్లో నెలకొన్న స్థితిలు అప్పుడు కాన్షిరామ్ బహుజన సమాజ్ వాది పార్టీ నెలకొల్పి ఒక్క రూపాయి విరాళంగా ఏర్పాటు చేసి కఠోర శ్రమతో రాష్ట్రంలో చేసిన రాజకీయ సమతుల్యత కోసం చెప్పిన వెన్నా జగదీష్ అత్యుత్తమ మహాశయుల వారసుడైన పవన్ కళ్యాణ్ అభినవ కాన్షిరామ్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
SRI TV
జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022

ఎస్ ఆర్ పురంలో 'నా సేన కోసం నా వంతు'

ఎస్ ఆర్ పురం జనసేనకు పుట్టినిల్లు
మండలంలో జనసేనకు తిరుగులేదు
కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
విద్య, వైద్యం, న్యాయం జనసేనకే సాధ్యం
క్రౌడ్ ఫండింగ్ విజయవంతం చేయాలి
జనసేన ఇంచార్జి డా.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలంలో 'నా సేన కోసం నా వంతు', ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలం జనసేనకు పుట్టినిల్లని, ఒకసారి ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమని ఉద్బోధించారు. మండలంలో జనసేనకి తిరుగులేదని, కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని ప్రభోదించారు. విద్య, వైద్యం, న్యాయం ప్రజలకు తారతమ్య భేదాలు లేకుండా అందించడం జనసేనకే సాధ్యమని తెలియజేసారు. మండల ప్రజలను అభ్యర్దిస్తున్నా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను అందలం ఎక్కించమని, అయన ద్వారానే సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ సాధ్యమని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పరితపించే పవన్ కళ్యాణ్ సేవలకు మండలంలోని ప్రజలు, నాయకులు, ఆత్మీయులు, మెగా కుటుంబ సభ్యులు, జనసైనికులు స్వచందంగా విరాళం పది రూపాయల నుండి ఎంతైనా 7288040505, 7288040505@upi నెంబర్ కి ఫోన్ పే, గూగుల్ పే, పేటియం ద్వారా పంపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి బాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ఉపాధ్యక్షులు చార్లెస్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

జనంకోసం జనసేన 289వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 289వ రోజులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో జనసేన వనరక్షణ దానిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం 1000 మొక్కలు పంచడం జరిగింది. ఇప్పటివరకు వరకు నియోజకవర్గం మొత్తంగా 62245 దానిమ్మ మొక్కల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గోకవరం మండల ప్రధాన కార్యదర్శి కొమరపు శివ, గోకవరం మండల సంయుక్త కార్యదర్శి పప్పుల శ్రీనివాస్, మల్లవరం గ్రామ అధ్యక్షులు గంటా వీరబాబు(జివి నాయుడు), గ్రామ ఉపాధ్యక్షులు కర్ణం బుజ్జి, గ్రామ ప్రధాన కార్యదర్శి మడగల సన్యాసిరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి గుండు అశోక్, గ్రామ కార్యదర్శి బొద్దపు నాగు, గ్రామ కార్యదర్శి చింతపల్లి మౌళి(కాటమస్వామి), గ్రామ కార్యదర్శి పల్లెల ప్రసాద్ (చిరంజీవి), గ్రామ సంయుక్త కార్యదర్శి సిగిరెడ్డి వీరబాబు, పప్పుల ప్రసాద్, యలంశెట్టి వేణు, కొట్టె శివశంకర్, ఇర్లపాటి రామకృష్ణ, కీర్తి ప్రసాద్, గుర్రం వీరబాబు, గుర్రం వీరవిష్ణు, తోట దుర్గాప్రసాద్, పోతల నానాజి, గుర్రం వెంకటేష్, బొందల ఆంజనేయులు, బొజ్జపు సూర్యచంద్ర, దండిపాటి దుర్గాప్రసాద్, తోట వీర వెంకట సత్యనారాయణ, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి, జనసేన నేతలు మధ్య ఘర్షణ

తిరుపతి వెంకటరెడ్డి కాలనీలో ఉద్రిక్తత

శతఘ్ని న్యూస్: తిరుపతి, జనసేన నేతలు తిరుపతి వెంకటరెడ్డి కాలనీలో పర్యటించిన నేపథ్యంలో మా ఏరియాలో జనసేన పర్యటించకూడదు అని అధికార పార్టీ బెదిరించడంతో వైసీపీ నాయకులు, జనసేన వీర మహిళల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇలాంటి సంఘటనలను తీవ్రంగా ఖండిస్తూ జనసేన నేతలు ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు కేసును నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

దిబ్బపాలెంలో 'నాసేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజవర్గం, 'నాసేన కోసం నా వంతు' అవగాహనా కార్యక్రమం జి.వి.ఎమ్.సి 85వ వార్డులో దిబ్బపాలెంలో మంగళవారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జి.వి.ఎమ్.సి 85వ వార్డు ఇంచార్జ్ గవర సోమశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెక్కాడితే కాని డొక్కాడని వారు కూడా తమకు తోచినంత జనసేన పార్టీకి విరాళాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022

నాదండ్లను మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదండ్ల మనోహర్ ని సోమవారం మంగళగిరి జనసేనపార్టీ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి మైరెడ్డి గంగాధర్, రాజానగరం నియోజకవర్గం జనసేన వీరామహిళ శ్రీమతి కందికట్ల అరుణ కుమారి, విక్టరీ న్యూస్ అధినేత అడబాల సత్యనారాయణ అదే విధంగా రాజానగరం నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మరియు పార్టీలో ఉన్న అంతర్గత కలహాల గురించి చర్చించడం జరిగిందని, అన్నిటికి సానుకూలంగా స్పందించడంతో పాటూ అలానే పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకు అభినందించి వీర మహిళలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వివరణ ఇవ్వడం జరిగింది.

పలువురిని పరామర్శించిన రాజానగరం జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం జనసేన పార్టీ స్థాపించినప్పటి నుంచి తనదైన శైలిలో పార్టీ సేవలందిస్తున్న జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబెర్ జమాల్ అలీ (సోను) ప్లేటెలెట్స్ తగ్గిపోవడం కారణంగా కొన్ని రోజులుగా ట్రీట్మెంట్ తీసుకుంటున్న జనసేన నాయకుడిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి రాజానగరం నియోజకవర్గం నాయకులు మైరెడ్డి గంగాధర్, బొబ్బరడా వాసు, రాజానగరం మండల కమిటీ మెంబెర్ ముత్యం నరసింహ మూర్తి, మండల కమిటీ మెంబెర్ నరేంద్రపురం బాపిరాజు, పాత వెలుగుబంధ సోషల్ మీడియా ఇంచార్జ్ ఏడిద వీరబాబు, జనసేన పార్టీ యూత్ నున్న రాజా, రాజానగరం జనసేన పార్టీ యూత్ ఐకాన్ పల్లా హేమంత్ గారు అందరు కలిసి రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ నాయకత్వంలో సోను పరిస్థితి తెలుసుకుని భవిష్యత్తులో జనసేన పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ రాజానగరం మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ నాగవరపు భానుశంకర్ తండ్రి నాగవరపు సత్యనారాయణ అనారోగ్యం కారణం సర్జరీ చేయించుకోవడం జరిగింది. వారిని దివాన్ చెరువు వారి ఇంటి నందు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ తరపున ప్రథమ బహుమతి ప్రధానం

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం, ఫార్మసిటీ కాలనీ రాయల్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలకు ప్రథమ బహుమతికి రూ. 10000/- స్పాన్సర్షిప్ చేసిన జనసేన పార్టీ గాజువాక నియోజవర్గం సీనియర్ నాయకులు మరియు అగనంపూడి స్థానిక యువ పారిశ్రామికవేత్త బలిరెడ్డి అరవింద్ మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి రమేష్. జనసేన పార్టీ తరపున ప్రథమ బహుమతిని ప్రధానం చేసిన జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గం సీనియర్ నాయకులు మరియు జీవీఎంసీ 85వ వార్డు ఇంచార్జ్ గవర సోమశేఖర్ రావు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వార్డ్ జనసేన నాయకులు దాసరి శ్రీనివాసరావు, దాసరి శ్రీను (ఆర్టీసి), దాసరి అచ్యుత్, దాసరి కాళిదాసు, గణేష్, రాజేష్, రమేష్, డాక్టర్ తాతాజీ సాయి, రాయల్ యూత్, ఫార్మాసిటీ గ్రామాల జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

చినబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)ని భీమవరంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి స్వగృహంలో జరుగుతున్న లక్ష్మి గణపతి హోమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు.

ఆత్మకూరులో పవనన్న ప్రజాబాట మూడవరోజు

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలన్న సంకల్పంతో ఆత్మకూరు నియోజకవర్గంలో మొదలుపెట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం మంగళవారానికి మూడో రోజుకు చేరుకుంది. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన నర్సాపురం, జాలయ్య నగరాలో మంగళవారం పర్యటించి అక్కడ స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్నప్పటికీ, ఒకటో వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ప్రజల ప్రాథమిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ మరియు మంచినీటి సౌకర్యం లాంటి కనీస అవసరాలు కూడా ప్రజలు నోచుకోలేకపోవడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని అప్పుడు ఆత్మకూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సురేంద్ర, వంశీ, చంద్ర, సురేష్, అనిల్, నాగరాజు, భాను కిరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో 'నాసేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజవర్గం, 'నాసేన కోసం నా వంతు' అవగాహనా కార్యక్రమం జి.వి.ఎం.సి 85వ వార్డులో సోమవారం శనివాడ కాలనీలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జి.వి.ఎమ్.సి 85వ వార్డు ఇంచార్జ్ గవర సోమశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెక్కాడితే కాని డొక్కాడని వారు కూడా తమకు తోచినంత జనసేన పార్టీకి విరాళాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం చీడికాడలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నా సేన కోసం నా వంతు" అను కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విస్తృతం చేయడం కోసం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. పార్టీ ప్రారంభం నుంచి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన యొక్క సొంత డబ్బుతో పార్టీని బలోపేతం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు ఈమధ్య చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంను తన యొక్క సొంత నిధులతో చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసైనికుడిని భాగస్వామ్యం చేస్తూ పార్టీ బలోపేతానికి మరియు పార్టీ చేపట్టిన సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు నరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022

ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ – ఓడిపోయే ప్రభుత్వానికి ప్రకటించే పథకాలు ఎక్కువ

శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, పెళ్లి కానుక ఇవ్వటానికి పదో తరగతి షరతులు పెట్టడం మరొక్కసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల ఆడపిల్లలకు చేస్తున్న పచ్చి మోసం. జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో విలేకరుల ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముబీనా మాట్లాడుతూ వైయస్సార్ దుల్హన్ పథకం పేరుని షాది తోఫా దుల్హన్ అనే పేరు మార్చి దుల్హన్ అంటే పెళ్లికూతురు ఆడపిల్ల పేరు మీద ఉన్న దుల్హన్ పథకాన్ని పేరు మార్చి షాది తోఫా అనే పేరు పెట్టి పెళ్లి కొడుకు పెళ్లి కూతురు ఇద్దరిపై నిబంధనలు అమలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ముస్లిం మైనార్టీ ఆడపిల్లలు అంటే జగన్మోహన్ రెడ్డి కి అంత చులకన ఎందుకని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముస్లిం మైనార్టీల గురించి కనీసం అవగాహన ఉందా అని, ముస్లిం మైనార్టీల స్థితిగతులు నిరక్షరాస్యత ముస్లిం మైనార్టీల పేదరికం అన్నీ కూడా పార్లమెంట్లో సమర్పిస్తే ముస్లిం మైనార్టీల పిల్లల పెళ్లిళ్లకు పదో తరగతి చదివి ఉండాలి అనే నిబంధన పెట్టడం అత్యంత బాధాకరమని, ఈ పథకంలో పెట్టిన షరతులు చూస్తుంటే ముస్లిం మైనార్టీ ఆడపిల్లల పైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది ఏంటి దుల్హన్ పథకం కింద ప్రతి మైనారిటీ ఆడపిల్లలకు లక్ష రూపాయలు పెళ్ళికానుక ఇస్తానన్నారని కానీ ఈ మూడున్నర సంవత్సరాలలో ఎంతమంది ఆడపిల్లలు పెళ్లిళ్లు చేసుకున్నారు వాళ్ళ పరిస్థితి ఏంటి వాళ్లందర్నీ మోసం చేసినట్టు కాదా? అని, పెళ్ళికానుక పథకం అమలు చేస్తే ఈ మూడున్నర సంవత్సరాలలో ఎంతమంది పెళ్లిళ్లు చేసుకున్నారో వాళ్ళందరికీ ఇవ్వాలని, అప్పుడే ఆ పథకం అమలు చేసినట్టు అవుతుందనీ, పథకాలు పెట్టాలి కానీ లబ్ధిదారులు తక్కువగా ఉండాలి అనే భావనతో ఉంటే ఇలాంటి కండిషన్స్ పెట్టి ప్రజలను మోసం చేయొచ్చు ఆలోచనలు ఉన్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి అని ఎన్నికల కోసం ప్రకటన చేసినట్లు ఉంది ఈ షాదీ తోఫా పథకం అని ,పశ్చిమ నియోజకవర్గంలోనే హజ్ హౌస్ నిర్మాణం చెయ్యాలని, షాదీ ఖానా ముఖ్యమంత్రిచే ప్రారంభించిన ఇప్పటికే కబరిస్తాం లాగే ఉందని, సీఎం జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీల పైన నిజంగా చిత్తశుద్ధి ఉంటే షాది ఖానా సామాన్య ముస్లింలకు 5000 అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన యువనాయకులు హనుమాన్ , పోలిశెట్టి శివ బుద్దన ప్రసాద్, నాగరాజు, సాంబ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయమందించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయవ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ముమ్మిడివరం 17వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న గుత్తుల వెంకటేశ్వరరావుని పరామర్శించి 2000/– రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. మరియు అదే గ్రామానికి చెందిన కాలు ఆపరేషన్ చేయించుకున్న గుత్తుల శివని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జక్కంశెట్టి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సాన బోయిన మల్లికార్జున రావు, కదలికొండ ఎలమంచిలి బాలరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోటలో జనంకోసం జనసేన

జనంకోసం జనసేన కార్యక్రమంలో ప్రజల వద్దకు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు వబ్బిన సత్యనారాయణ(సత్తిబాబు)

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట, వేపాడ మండలంలోని గ్రామాలు ఆకుల సీతంపేట, కొంపిల్లి(కుమ్మపల్లి), మరియు లక్కవరపు కోట మండలం కల్లేపల్లి రేగ లోని ప్రజల వద్దకు చేరుకుని జనసేన పార్టీ మేనిఫెస్టో, షణ్ముఖ వ్యూహం, గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసే బాధ్యత కుటుంబం మొత్తం తీసుకోవాలని తెలియజేస్తూ కరపత్రాలు పంచడం జరిగింది. ఆయాగ్రామాల్లో పలుచోట్ల వినాయక అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని తదుపరి గా జనసేన పార్టీ యువతకు టీ షర్ట్ లు పంచడం జరిగింది. ఆ గ్రామాల్లో జనసైనికులు మాట్లాడుతూ మా ఇంట్లో కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు చేస్తున్న సహాయం గురించి వివరించి జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ గుర్తుకి ఓట్లు వేయించే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

నిరుపేద ఆటోకార్మికుడి కొడుకుకి చదువు నిమిత్తం జనసేన ఆర్థికసహాయం

శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, చినపలకలూరు గ్రామంలోని బొందలపాటి శ్రీనివాసరావు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటాడు, ఆయనకు ఇద్దరు కుమారులు వారిలో మొదటి కుమారుడు ఈ సంవత్సరం కాలేజీలో చేరాల్సి ఉంది. కానీ ఆయన దగ్గర ఫీజు కట్టడానికి డబ్బులు లేవని దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలి అని కోరగా దానికి స్పందించిన జనసేన పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు యడ్ల వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండల కార్యదర్శి ముళ్ళపూడి చిన్నా ఈ సంవత్సరానికి సరిపడ ఫీజు నిమిత్తం 10000/– ఆర్థికసహాయం చేశారు. ఈ సహాయాన్ని యడ్ల వెంకటేశ్వరరావు ఇవ్వడం జరిగినది. భవిష్యత్తులో కూడా ఈ అబ్బాయి చదువు నిమిత్తం జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియచేయటం జరిగినది.

శ్రీశ్రీశ్రీ కోట దుర్గమ్మ ఉత్సవాల నిర్వహణ సమావేశంలో జనసేన

శతఘ్ని న్యూస్: పాలకొండ టౌన్, పాలకొండ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కోట దుర్గమ్మ నవరాత్రులు నిర్వహణపై సలహాలు మేరకు దేవాదాయ శాఖ వారి జనసేన పార్టీ వారికి ఆహ్వాన మేరకు వెళ్లి వచ్చే భక్తులకు మంచినీటి సదుపాయం క్లోరినేషన్ రాత్రిపూట విద్యుత్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ఆలయ పెద్దలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి గొర్ల మన్మధరావు, పొరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్ ,బోర వాసు, కడగల హరికృష్ణ, దుప్పాడ చంద్రశేఖర్ పాల్గొని ఆలయ అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022



రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ముమ్మిడివరం రాజుపాలెం వద్ద బస్సు లారీ యాక్సిడెంట్ కారణంగా గాయపడిన ప్రయాణికులు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జక్కంశెట్టి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సానబోయిన మల్లికార్జునరావు, ముమ్మడివరం మండల అధ్యక్షులు గొల్లకోటి వెంకన్నబాబు, గోదశి పుండరీష్, గొల్లకోటి సాయిబాబు, కడలి కొండ, శీను తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు, గోవిందరాజుపురం గ్రామాలలో 5000/- రూపాయలను జనసేన పార్టీ ఫోన్ పే నెంబర్ కి పంపించడం జరిగింది. ఇదే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నా సేనకి నా వంతు అనే నినాదంతో ఎక్కువమంది ప్రజలని పార్టీలో భాగస్వామ్యం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఎక్కడ జనసైనికులను తొక్కాలని చూస్తే అక్కడ జనసేన జెండా దిమ్మలను ఆవిష్కరిస్తాం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా, మధిర, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాల కోసం, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ... జనసేన పార్టీ గ్రామ గ్రామాన బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు వెళ్తున్న మధిర నియోజకవర్గంలో గల చింతకాని మండలం, నగిలిగొండ గ్రామంలో ఇటీవల జనసైనికులు నిర్వహించిన జనసేన అధినేత జన్మదిన వేడుకుల కోసం ఏర్పాటు చేయబడ్డ ఫ్లెక్సీలను మరియు జెండాలను గుర్తుతెలియని వ్యక్తులు చించి ధ్వంసం చేసి జనసైనికుల మనోభావాలను దెబ్బతినేలా చేశారు. ఇట్టి విషయాన్ని నగిలిగొండ గ్రామ జనసైనికులు ఉమ్మడి ఖమ్మం యువజన విభాగం అధ్యక్షులు జిల్లా దేగల రామచంద్రరావుకు తెలియజేశారు. వెంటనే స్పందించిన దేగల రామచంద్రరావు రాష్ట్ర నాయకులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రామ్ తాళ్లూరి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ ల సూచనల మేరకు యువజన విభాగం నగిలిగొండ గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకొని ఆ ఘటనకు సంబంధించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ యొక్క ఘటన జరిగిన సమీపంలోనే జనసేన పార్టీ జెండా దిమ్మకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఎక్కడ జనసైనికులని తొక్కాలని చుస్తే అక్కడ జనసేన జెండా దిమ్మలని ఆవిష్కారిస్తామని జనసేన కోసం ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న జనసైనికులకు ఎల్లపుడు అండగా ఉంటామని ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన యువజన విభాగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మేడబోయిన కార్తీక్, యువజన విభాగం ఉపాధ్యక్షులు యాసంనేని అజయ్ కృష్ణ, సెక్రెటరీ గుండ్ల పవన్ కళ్యాణ్, గుంత సత్యనారాయణ, బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరు డేవిడ్, జానీ, భరత్ కుమార్ జనసేన పార్టీ కార్యకర్తలు షేక్ మాలిక్, రమణ కుమార్, ఉత్తమ్ రాజ్, సాయి గోపి, గోపికృష్ణ, హరికృష్ణ స్థానిక జనసైనికులు హితీష్, వీరబాబు, శ్రీకాంత్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ ఎమ్మెల్యేకి సమస్యలపై వినతిపత్రమిచ్చిన జనసేన

శతఘ్ని న్యూస్: పెనుకొండ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ కొండంపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే శంకర్ నారాయణకి జనసేన పార్టీ నాయకులు గ్రామంలో ఉన్న ప్రత్యేక సమస్యలు డ్రైనేజీ, త్రాగు నీళ్లు, సీసీ రోడ్ల, సమస్యలు మరియు మరిముఖ్యంగా రోడ్లలో ఎక్కడంటే అక్కడ నీళ్లు ఉండడంతో దోమలు కుట్టి విషపూరిత జ్వరాలు వల్ల చాలా మంది ఆస్పత్రి పాలవుతున్నారు కాబట్టి వెంటనే బ్లీచింగ్ చేయించి డ్రైనేజీలు బాగు చేయాలని సమస్యలు వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కుమార్, రాజేష్ నాయకులు బంగారం, హరినాయక్, శ్రీనివాస్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంచిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి బాలగోపాల లక్ష్మీ నరసమ్మ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి 25 మంది వృద్ధులకు పాలకొండ జనసేన యువనాయకులు షేక్ అజార్ మూడు రకాల పండ్లు ఆపిల్, దానిమ్మ, అరటి పళ్ళు ఇవ్వడం జరిగింది. అలాగే జామి అనిల్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఏ ఒక్కరూ కుడా అనాధగా ఉండటానికి వీలులేని సమ సమాజాన్ని స్థాపించడం కోసమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టడం జరిగింది. కావునా ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ పట్టణ జనసేన పార్టీ సీనియర్ నాయుకులు పోరాడి ప్రశాంత్ కుమార్, పొట్నూరు రమేష్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 14 సెప్టెంబర్ 2022

రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం చారిత్రక అవసరం

అవినీతి, అరాచకత్వం, నియంత పాలనతో కునారిల్లుతున్న రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ మాత్రమే దిక్కు
మన బిడ్డలు, భవిష్యత్ తరాలు బాగుండాలి అంటే జనసేన అధికారంలోకి రావటం ఒక్కటే మార్గం
కులమతాల బేధం లేని, అవినీతిరహిత పాలన జనసేనతోనే సాధ్యం
పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి
జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: గుంటూరు, తమ అసమర్ధ, అవినీతి, అరాచక, నియంత, అవగాహనారాహిత్య పాలనతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని రావణకాష్టం చేసారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నతమైన ఆశయాలతో, అత్యున్నతమైన సిద్ధాంతాలతో పాటూ నిశ్వార్ధ సేవతో ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ నాయకత్వం ఈ రాష్ట్రానికి చారిత్రక అవసరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మంగళవారం శ్రీనివాసరావుతోటలోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో జరిగిన 22 వ డివిజన్ జనసేన పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సాగర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడైతే వైసీపీ అధికారంలోకి వచ్చిందో ఆ క్షణం నుంచి రాష్ట్రంలో ఏ ఒక్క వర్గ ప్రజలు సంతోషంగా లేరని ఆందోళన వ్యక్తం చేశారు. తమ స్వార్ధం కోసం అన్ని వ్యవస్థల్ని వైసీపీ నేతలు కునారిల్లింప చేశారని విమర్శించారు. తమ రాజకీయ స్వలాభం కోసం రాష్ట్రాన్ని కులాల వారీగా మతాల వారీగా ప్రాంతాల వారీగా విభజించి రాష్ట్రాన్ని మరో బీహార్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో విలువలకు వలువలు తీసేసి భూతుల సంస్కృతిని తెచ్చిన వైసీపీ నేతలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టిన చీడపురుగుల్లా తయారయ్యారని దుయ్యబట్టారు. సంక్షేమం పేరుతో అలవికాని అప్పులు తెస్తూ చారిత్రక సంపదను తెగనమ్ముతూ రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. ప్రజలకు పప్పుబెల్లాలు పంచిపెడుతూ ఇసుక, మైనింగ్ వంటి సహజ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన దృష్ట్యా తమ బిడ్డలు బాగుండాలి అన్నా ముందు తరాల వారికి బంగారంలాంటి భవిష్యత్ కావాలన్నా ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ఒక్కడు మాత్రమే దిక్కని అన్నారు. కులమత భేదాలు లేని, అవినీతిరహిత ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు జనసేన పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. నిస్వార్ధమైన సేవకు నిలువెత్తు నిదర్శనమైన పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇస్తే గాడితప్పిన పరిపాలనను పూర్తిగా సరిదిద్ది రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తాడన్నారు. జనసైనికులు, వీర మహిళలు, వివిధ విభాగాల పార్టీ శ్రేణులు పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింతగా చేరువ చేయాలని కోరారు.కార్యక్రమంలో చెన్నా పోతురాజు, కోనేటి ప్రసాద్, షర్ఫుద్దీన్, త్రిపుర, రవీంద్ర, కోలా చిరంజీవి, మెహబూబ్ బాషా, లక్ష్మిశెట్టి నాని, సుబ్బారావు, రాము, చిరంజీవి, సురేంద్ర, నరేష్, కుమార స్వామి, యుసూఫ్, రాసంశెట్టి శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

లోడింగ్ ముఠా షెడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు, నేషనల్ బైపాస్ రోడ్డులో మార్కెట్ యార్డు హమాలీల కోసం నిర్మాణం జరుగుతున్న లోడింగ్ ముఠా షెడ్డు నిర్మాణాన్ని సందర్శించిన యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు.

వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, అనంతసాగరం మండలంలో పలు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహా బూబ్ మస్తాన్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత తగ్గి వాతావరణం మారి వర్షాకాలం వస్తుందని ఈ క్రమంలో మండల ప్రజలకు విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన బాధ్యత మండల అధికారులకు వైద్యాధికారుల పై ఉందన్నారు గత సంవత్సరం ఈ సీజన్లో అనేకమంది మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడ్డారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని, గ్రామపంచాయతీ అధికారులు, పరిశీలించి, నిరంతరం గ్రామాల్లో పర్యటించి, బ్లీచింగ్ తో శానిటైజేషన్ చేస్తూ ఉండాలని, రోడ్ల మీద, కాలువలు, డ్రైనేజీలో వ్యర్ధాలను లేకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఇప్పటినుండి తగు చర్యలు తీసుకోకపోతే ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతారని కావున మండల అధికారులు, వైద్యాధికారులు పలు వ్యాధులు ప్రబలకుండా చూడాలని అనంత సాగరం మండలం జనసేన పార్టీ తరపున పత్రికా విలేకరులకు ప్రకటన ఇవ్వడం జరిగింది.

కేంద్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయ మంత్రికి వినతిపత్రం

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ, మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పెదకళ్ళేపల్లి జనసేన పార్టీ నాయకులు అరజా కిరణ్ కాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పెదకళ్ళేపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత మరియు నిధుల లేమి గురించి సర్పంచ్ సంధ్యారాణి తరపున అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బంది కొరతతో రోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్న సిబ్బందికి పని భారమవుతుందని గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆసుపత్రి కనీస అవసరాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని దానివల్ల ఆసుపత్రిలో కనీస ఖర్చులకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని గౌరవ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన మంత్రి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారిని ఈ విషయమై చర్య తీసుకోమని ఆదేశించడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 14 సెప్టెంబర్ 2022